# బందితుడు

ఆదివిష్ణు




హెమింగ్వేమీద అభిమానం చాలా వున్నది నాకు ఆయన రాసిన పుస్తకాలన్నీ చదవనూలేదు చదివిన ఒక్క పుస్తకంతోనే ఆయనంటే ప్రాణంపెట్టే స్థితి కొచ్చేను 'ఓల్డ్ మాన్ అండ్ ది సీ !'

నా పెళ్లినాడు ఓ మిత్రుడు ఆ పుస్తకాన్ని కానుకగా యిచ్చేడు ''తోచినప్పుడల్లా చదువుకో, మంచి పుస్తకం'' అని చెప్పి రెండు ముక్కలు ఇంగ్లీషులో మొదటి పేజీమీద రాసివుంచేడు.

వయస్సు ముదిరిన బెస్తవాడు, అతనికి మనోహరమైన కొన్ని జ్ఞాపకాలు, అతనికో కుర్ర నేస్తం, వాళ్లిదరి స్నేహం, సముద్రం, దానిలోని సొరచేపలూ, సముద్రమ్మీద ఎగిరే చిన్ని చిన్ని పిట్టలూ—వీటన్నిటితో సుందరమైన కథ తయారయింది. రాసిన పద్ధతికి చేతులు రెండూ జోడించేయాలి

ఆమధ్య పెళ్లయిన కొత్తలో (ఆషాఢమాసంలో కాబోలు) ఆకథని యావత్తూ తెలుగులో రాసేను స్నేహితులకు చూపించేను చదివి బాగుందని మెచ్చుకున్నారు ఆనక, అసలు పుస్తకమూ చదివేశారు.

ఆ పుస్తకాని కొక యోగ్యతాపత్ర మివ్వడం నా ఉద్దేశంకాదు. అందుకు నా స్తోమతెంత? నాకు నచ్చిన పుస్తకం గురించి పదిమందికి చెప్పుకోడం, వాళ్లది చదివేరని తెలిసినా గూడాను (నా అలవాటు

ఈ కథకీ, ఆ పుస్తకానికీ ఏవిధమైన సంబంధమూలేదు కాపోతే, ఆ పుస్తకాన్ని మూడో తడవ చదవడానికి ప్రారంభించిన వేళా విశేషం చెప్పుకో దగ్గది! ఒక పేజీ తిప్పేనో లేదో నా గది గుమ్మం ముందు ఓ కుర్రాడు తారట్లాడుతూ కనిపించేడు

చాలామంది కుర్రాళ్లనింతకుముందు వే నెన్నో సార్లు చూసేను మా అక్కయ్యకీ, అన్నయ్యకీ పిల్లలున్నారు అవకాశం దొరి తే నెత్తినెక్కి రాజ్యం చేసేయగల పెంకిఘటాల్లో క్లాస్‌వన్ రవుడీలు! అస్తమానూ అల్లరి అయినా ముద్దుగానేవుంటారు,

ఈ కుర్రవాడి విషయంవేరు తొమ్మిదేళ్ల వయస్సుంటుందేమో బొమ్మలా, అచ్చుపోసిన బంగారు బొమ్మలా మెరిసిపోతున్నాడు తృటిలో నన్ను ఆకర్షించేడు పుస్తకం మూసి వాడివేపు కన్నార్పకుండా చూడటం మొదలుపెట్టేను.

నా గది గుమ్మమెక్కి వీధివేపు చూస్తూ నించున్నాడువాడు కాసేపలా నించుని, అకస్మాత్తుగా గంతు వేయడంతో 'విశేష మేదో' జరిగుంటుందని అనుమానించేను

లేచి వెళ్లి వాడి పక్కన నించుని చూసేను గుమ్మంముందు నిల్చిన వర్షపునీట్లో రెండు కాగితప్పడవలున్నాయి ఓ పడవ మునిగిపోయివుంది రెండోదానికి రాయి అడ్డు తగలడంతో ఆగిపోయి వుంది

నేను వాడిపక్కన నించునివున్నట్టు గమనించేడు కాబోలు, తలెత్తి నావేపు చూసేడు ఆనక గుమ్మం దిగి నీళ్లలో నించున్నాడు. తర్వాత అన్నాడు.

''మా బుజ్జి పడవ మునిగిపోయింది.''

''మంచిపన్జరిగింది. రెండోది నీదేమిటి?''

తలూపేడు వాడిమొహంలో వెల్తురు తళుక్కున మెరిసింది అప్పుడు మరింత ముచ్చటగా కనిపించేడు

కాసేపటికి వాడి పడవ రాయిని తప్పించుకుని ముందుకుసాగింది. కదుల్తోన్న పడవని చూస్తున్నాడు

''నీ పేరేమిటోయ్?''

''పార్థ'' స్పష్టంగా చెప్పేడు

''పడవలు చేయటం నీకు బాగా చాతొచ్చేమిటి?''

''. .''

''ఏం చదువుతున్నావ్?''

''నాలుగు''

వాడిపడవ దూరంగా వెళ్లింది పార్థుడు, జారిపోతున్న తననిక్కర్ని పైకి లాక్కుంటూ ఆపడవని వెంబడించాడు అప్పుడక్కడ వాడితో పాటు నాకూ ఆడుకోవాలనిపించింది గది తలుపు వేసి గుమ్మం దిగేనన్నమాటేగానీ మరో అడుగు ముందుకు వేయలేక పోయేను

సరిగ్గా నాగది ముందు ఓ డాబా వున్నది ఆడాబామీదఓ ఆడకూతురు తీరిక చేసుకుని పార్థుడివేపు కుతూహలంగా చూస్తోంది. నన్ను చూచిగూడా ఆమె అక్కడ్నుంచి కదల్లేదు నాపెద్దరికం చప్పున

## బంధితులు

వ్వే ననుకున్నంత 'గౌరవ' గల మనిషికాడు వి పుట్టినరోజు పండుగళాటిదో నేనూ ఏర్పాటుచేసి సుందర శివరావునీ, అతని ప్రేమనీ, అతనిస్నేహి టేని యావన్మందినీ పిలిచేసి ఇంకేదో చేసేయాలని పించేది. కానీ, అతని చుట్టూతావున్న 'హంగు'ని చూచి ఆ కోరిక చంపుకునేవాడిని.

—నన్ను కొన్నాళ్లపాటు 'ఆలోచింప' జేసిన "ఆ సుందర శివరావు భార్యేనా యీమె? లేపోతే— అదే పాటని నా మనసుకి నచ్చే రీతిని అంత చక్క గానూ ఎలా పాడగలదు? ఎలా పాడుతుం దసలు?

నే నీ గదిలో చేరి యిన్ని రోజులైనా, ఒక్క రోజుగూడా సుందర శివరావు కన్పించలేదు శ్రీధర రావుగారికీ, నే నూహిస్తున్న ఈ సత్యవతికీ సంబంధ మేమిటో తెలీదు. ఏవేళ, పరిస్థితులు అనుకూ లించక సుందర శివరావు సత్యవతిని పెండ్లాడలేక పోయే డా? ఏమో—అదీ జరిగుండవచ్చు. ఈ ప్రేమ కథలు ఒక్కోమాటు బలీయమై పోగలవు

ధోడ్లో అలికిడైనట్టు గమనించేను. కిటికీ గుండా ఆత్రంగా చూసేను మెరపుతీగలాటిపడుచు తెల్లని బట్టల్లో మరింత మెరిసిపోతోంది. సన్న జాజులు అతి నాజూగ్గా కోసుకొంటోంది నూటికి మూరుపాళ్లు సత్యవతే! నమ్మకంగా సాక్షాత్తు ఆవిడే!

అకస్మాత్తుగా ఆమె నా కిటికీవేపు చూసింది గబిక్కున అక్కడ్నుంచి లేచివొచ్చి హోల్డాలుమీద కూర్చున్నాను. సుందర శివరావు గుర్తుకొచ్చేడు. అంతగా ప్రేమించిన అతను సత్యవతినెందుకు పెళ్లి చేసుకోలేదు?

సత్యంతో ఉత్తర ప్రత్యుత్తరాలు నాకు అంతగా లేవు. అతను నాగార్జునసాగర్‌లో ఎన్జినీరు న్నాడు. వెంటనే అతనికో ఉత్తరం రాశాను.

"......ఈ విషయంలో కుతూహలం పొర పాటు కాదేమో సత్యం! నా మనసుకి నచ్చిన మను షుల్లో వాళ్లిద్దరూ వున్నారు గనక యింతగా రాయడమవుతోంది నిజమే నీతో తిరిగి నన్నాళ్లూ వాళ్ల విషయం నీతో ముచ్చటించలేదు. అంత మాత్రం చేత నేను వాళ్లని మరిచిపోయేనని అను కోవద్దు

రాత్రి నాకు నచ్చిన పాట విన్నాను అదేపాటని కొన్నేళ్లక్రితం నీతోపాటు సుందర శివరావు పార్టీ కొచ్చినప్పుడు విన్నాను. ఆనాడు నా పరవశత్వాన్ని మందలించావు గూడాను కానీ సత్యం—ఆపాటంటె నా కెంతో యిష్టము. నే నిప్పు డిక్కడ కవిత్వ మేదో రాయబోతున్నానని ఖంగారు పడకు నీ అభి రుచి నాకు తెలుసు. నీతో అడ్జెస్టు కావడమూ తెలుసు.

సత్యవతి ఆ పాట పాడింది. మీ సుందరశివరావు ఆరోజుల్లో ఆపిల్లని తప్ప మరెవ్వరినీ పెళ్లి చేసుకో నని మనందరికీ చెప్పేడు. బహుశః నీ కిది గుర్తుం టుందనుకుంటాను. రాత్రి అదే పాట వినిపించగానే సత్యవతి జ్ఞాపకమొచ్చింది. ఆతర్వాత నే నిక్కడ సత్యవతినీ చూసేను. ఇన్నిరోజులైంది ఇప్పటికొచ్చి సుందర శివరావు నాకీ యింట్లో కనుపించలేదు. కారణం చెప్పలేనుగానీ, సుందర శివరావు మాట తప్పి మరో పిల్ల నెవర్నైనా పెళ్లాడాడేమోనని పిస్తుంది. ఇది కేవలం ఒక అనుమానం.

నీకు వాళ్లిద్దరి విషయం మేమైనా తెలిస్తే వెంటనే జవాబు వ్రాయి. ఏంతోచక రాసిన ఉత్తరమని కొట్టి పారేయకు. నీ జాబుకోసం ఎదురు చూస్తుంటాను. ..."

ఉత్తరాన్ని పూర్తి చేసి, ఆ వేళే పోస్టు చేయ డానికి బయటకువెళ్లేను. పోస్టు చేసి తిరిగి గది కొస్తుండగా, నా గదిముందు పార్థూ, బుజ్జీ ఇద్దరూ కర్రతో కత్తియుద్ధం చేస్తున్నారు. వాళ్లని చూస్తూ అక్కడే నిలబడిపోయేను.

రాను రాను ఆ యుద్ధం మంచి రక్తిగా తయా రవుతోంది పార్థుడు చాలా తమాషాగా కర్ర తిప్పే స్తున్నాడు. బుజ్జి దొంగదెబ్బ తీసేందుకు ఎదురు చూస్తున్నట్టుంది వాడప్పుడే బిక్కమొహం పెట్టి దొంగచూపులు చూస్తున్నాడు. రాస్కెల్!

త్రుటిలో పార్థుడి కాలిమీద బుజ్జిగాడు కొట్టే వాడేను వెంటనే వాళ్లిద్దరి మధ్యకి వెళ్లి, బుజ్జి ప్రయత్నాన్ని వారించి, న్యాయంగా పోరాడమని హెచ్చరించేస పార్థుడు ఉత్సాహంగా తలూపేడు. గానీ, బుజ్జిమాత్రం నావేపు మిర్రున చూసేడు

డాబా తాలూకు వారేరి ఆడకూతురు మరో మగవాడితో క్రింది ఈ ధర్మయుద్ధాన్ని చాలా యిదిగా చూస్తున్నట్టు గమనించి గబ గబా నా గది లోకి వచ్చేను.

బయట మళ్లా యుద్ధం ప్రారంభమయింది. ఈ తడవ కొంచెం జోరుగా సాగుతోంది యుద్ధం సినిమాల్లోలాగా పార్థుడు తన ఎడంచేతిని ఎత్తిపెట్టి కుడి చేత్తో కర్రని మహా సరదాగా తిప్పేస్తు న్నాడు.

సరిగ్గా అదే సమయంలో ఓ లావుపాటి ఆడ మనిషి అక్కడికొచ్చింది. సాగుతూన్న యుద్ధం టక్కున ఆగిపోయింది. అక్కడ్నుంచి ఆవిడ గొంతు చించుకోడం మొదలైంది.

"అయ్యో, అయ్యో, నీ కళ్లు నెత్తిమీది కొచ్చే యట్రా పార్థూ! నీ చేతులు విరిగిపోనూ—చిన్న వెధవన్నేసి నీ యిష్ట మొచ్చినట్టు కొట్టేస్తున్నా వుట్రా! నిన్నని ఏం ప్రయోజనం, చెట్టంత ఎదిగి ఈ అఘాయిత్యాన్ని చూస్తున్న వాళ్ల ననాలి కడుపుకి కంటే తెలుస్తుందికానీ, ఎంత మొత్తుకుంటే ఏం ప్రయోజనం? ..నీ కెన్ని సార్లు చెప్పాలిరా మడ్డి వెధవా, ఈ రవుడీ ఆటలా డొద్దని ఇంకాఇక్కడే నిలుచున్నావేరా? కదులు." అన్చెప్పి బుజ్జి చెవిపుచ్చుకు బరబరా లాక్కు పోయిందావిడ

పార్థుడు బిక్క మొహంతో, నేలమీద కాలితో రాస్తూ నిలుచున్నాడు.

డాబామీదున్న ఆవిడ, అతన్తోసహా—తుపాకి గుండు తగిలిన పిట్టల్లా రివ్వున డాబా దిగేశారు.

"కడుపుక్కంటె తెలుస్తుంది గానీ—"

నాకూ బాధనిపించింది. ఎలాగైతేనేం ఈ భూప్రపంచ ఈవి డొక్కర్తే కనిపారేస్తున్నారు కాబోలు బిడ్డల్ని! పిల్లలిద్దరూ ముచ్చటగా ఆడు కుంటున్నారని చూడ్డంగానీ, మాకు పిల్లల్లేరని కాదుగా ఆ డాబా వాళ్ల సంగ తేమిటో తెలీదు గానీ, కొన్ని రోజుల్లో నేనూ తండ్రిని కాబో తున్నాను

"అమ్మా! తల్లీ! నువ్వేమో ఆ గది దాటి ఒక్కడుగు ఇటు రావు మీ పార్థు డేమో యిక్కడ



వసి పిల్లవాడ్నిష్టమొచ్చినట్లు కొట్టిపారేస్తూ వ్నాడు ఆదేమంటే మిడిగుడ్లు పెట్టుకు మింగేట్లు చూస్తున్నాడు రా! వచ్చి వాడి అవతారాన్ని చూడు ఏ గాలికి బతుకుతే మాకేమన్నట్టు కూర్చుంటే నష్ట మెవ్వరికి ?''

ఆవిడింకా అరుస్తూనే వున్నది

రాత్రి పక్కవాటాలోంచి మెల్లిగా మాటలు వినిపించేయి పార్ధుడికి బుద్ధి చెబుతోంది సత్యవతి

''అల్లరిగా తిరక్కూడదు నువ్వు బాగా చదువుకోవాలి పది మందిలోనూ మంచి అనిపించుకోవాలి. నువ్వు నా మాట వినకపోతే నా కేడుపొస్తుంది పార్థూ. చెప్పు.....అమ్మ ఏడుస్తే నీకు బాగుంటుందా?''

వెంటనే శ్రీమతి గుర్తుకొచ్చింది నాకు. ఆమధ్య వారం రోజులపాటు విపరీతమైన దగ్గుతో బాధపడిపోయేను. అది కేవలం సిగరెట్లు అతిగా కాల్చడం వలనని మా ఆవిడ నింద! రెండు రోజులు చెప్పి చూచింది. ఆ రెండు రోజులూ కావాలని చెప్పి మరింత ఎక్కువగా కాల్చాను. అప్పుడన్నది, కళ్లనిండా నీళ్లు నింపుకుని.

''కనీసం నా ముందైనా సిగరెట్లు కాల్చకండి. మీ దగ్గు చూస్తూంటే భయమేస్తోంది. దాని క్కారణాన్ని పదే పదే గుర్తు చేసి నన్ను బాధ పెట్టకండి. నేను బాధపడటం మీ కిష్టమైతే మరి నేనేం చెప్పలేనంతే!''

శ్రీమతి గుర్తుకు రావడంతో సిగరెట్టు కాల్చాలనిపించింది. సిగరెట్టు ముట్టించి పొగ వదిలేను. ఇక్కడొక మాట మనవి చేయాలి. నేను కలల్లో కొంచెం సరదాగా తిరితే మనిషిని. ఈ అలవాటిప్పటిది కాదు. చాలా మంది నన్ని విషయంలో ఎగతాళి చేసేవారు గూడాను

''అతనా! వట్టి తిక్క మనిషి మనం చెప్పేది వింటూనే మనల్ని మరిచిపోయి తిక్కపోజు పెట్టేసి వెళ్ళిపోతాడా''వటూని! తోచని సమయాన్ని తోచే విధంగా మల్చుకోడమనే పద్ధతిని 'తిక్క' అంటే నేనేం చేసేది?

కొన్ని రోజుల్లో పుట్టబోయే మా చిరంజీవి వయస్సు ఈ క్షణంలో నాలుగేళ్లు చందమామ మా యింటికో వెల్తురు అవునాండి, ఇది మొదటి భాగం వా డుత్త పెంకి ఘటం వాళ్లమ్మని క్షణం పూపిరి పీల్చుకోనివ్వడు వాళ్లమ్మ దగ్గిర వాడికి చనువెక్కువ ఇరవైనాలుగ్గంటలూ మాటలు కావాలి ముచ్చటపడి ఏదైనా వాడితో చెప్పడానికి ప్రయత్నిస్తే యక్ష ప్రశ్నలు. ప్రాణంతీసి పారేస్తాడు ఈ పోరు పడలేక శ్రీమతి వాడిని నా దగ్గరికి పంపింది ఓనాడు అప్పుడు మా ఇద్దరి మధ్య నడిచిన సంభాషణా క్రమం యిది.

''ఒరేయ్ ఏమిట్రా అల్లరి?'' నేను

''అల్లరికాదు గురూ!'' వాడు.

''ఒరేయ్, ఒరేయ్! నాన్నగార్ని 'గురూ' అనకూడదు ''


''మరి నువ్వు ఆ కళ్లజోడు మావయ్యని గురూ అంటావేల?''

''వాడా? వాడు వెధవ గనక ''

''గురూ అంటే ఏమిటి?''

''ఇదిగో విన్నావా? వీ డిక్కడ నన్ను తినేస్తున్నాడు ''


# ఇదిగో కాల్గేట్ వారి...
# బ్రిస్క్ టూత్ పేస్టు



## విరివియైన నురగతో పళ్ళుతోముకుని క్రొత్త ముత్యపు తెల్లదనం పొందండి!

ఇదిగో కాల్గేట్ బ్రిస్క్- శ్రేష్ఠమైన దంతధావన పదార్థములను ఉత్పత్తి చెయ్యడంలో ప్రపంచ మంతటా గొప్ప అనుభవము గడించిన సంస్థ అందించు క్రొత్త టూత్ పేస్టు.

ఆరోగ్యవంతమైన జీవనానికి పళ్ళు అత్యంత పరిశుభ్రముగా ఉండాలనీ, మీ చిరునవ్వును శోభాయమానం చెయ్యడానికి అద్భుతమైన ముత్యపు తెలుపును కూర్చాలనీ మీ దంత వైద్యుడు మీకు చెబుతాడు. మరి, శుభ్రమైన దంతముల కోసం పక్రమంగా కాల్గేట్ బ్రిస్క్-తో బ్రషుతో తోముకోవడమే.

పరిపూర్ణముగా మీ దంతములను శుభ్ర పరచుకోవడానికి కాల్గేట్ బ్రిస్క్- యొక్క చురుకుగా చొచ్చుకొని పోయే విరివియైన నురగను శాస్త్రీయ పద్ధతుల్లో కనిపెట్టారు. ఇది సాటిలేనిది!



టూత్ బ్రషుకూడా చేరలేని చోట్ల యిది అద్భుతముగా పనిచేసి పంటి కాంతిని పోగొట్టు పైపొరను తొలగించి క్రొత్త ముత్యపు తెల్లదనం వచ్చేలాగా మీదంతములకు మెరుగు దిద్దుతుంది!




CBTP.G.1 TEL.

"లోకం తెలీదు." మా ఆవిడ.

"మరి ఒక్కోమాటు మావ, కళ్లజోడు మామయ్యా ఇద్దరూ కలిసి ఎవర్నో తిడతారెందుకూ వాడు వెధవకాడా?"

"నీతో నేను వాగలేనురా చిట్టీ! మాట్టాడకుండా నన్ను నువ్వు అని పిలవకు"

"ఏమని పిలవాలి?"

"డాడీ! అని"

"ఎందుకని"

"నువ్వు మాబ్బాయివి గనక"

"పిలవకపోతే"

"కొడతాను"

"ఎందుకని"

"అబ్బబ్బ చంపేస్తున్నావురా చిట్టిగా"

"నా కివాళ డబ్బు లివ్వలేదు అమ్మ నడిగితే తం దగ్గర్లేవంది"

"ఇప్పుడు డబ్బులెందుకు పనేమిట్రా?"

"కొనుక్కోవాలి."

"ఏమిటి?"

"సిగరెట్టులు"

"అయ్యబాబోయ్! నిన్ను సిగరెట్లు కాల్చమని ఎవరు చెప్పార్రా?"

"అమ్మ"

"విన్నావా? వీడిని సిగరెట్లు కాల్చమని సలహా యిచ్చేవా?"

* * *

"వాడివి చూచైనా ఆ పాడు సిగరెట్లు మానేయండి" మా ఆవిడ పథకం యిది

"సర్లే. నువ్వు నోరుమూసుకో చూడు చిట్టీ నువ్వు సిగరెట్లు కాల్చకూడదు నాన్నా! తప్పు"

"మరి నువ్వు కాల్చకోవచ్చా?"

"నేను పెద్దవాడిని"

"మరి నేను పెద్దయింతర్వాత కాల్చనా?"

—సిగరెట్టు చివరంటా కాలి, వేలిని కాల్చేసింది. దాంతో కలనుంచి బయటపడ్డాను ఛీ. వెధవది, సిగరెట్లు మానేయాలి ఈ దురలవాటు పిల్లలక్కూడా సంక్రమిస్తే అప్పుడేంగావాలి కనుక?

మావాడు పార్థుడిలా కొంచెం అల్లరి, కొంచెం బుద్ధిగా వుంటే చాలు. మా అక్కయ్య వాళ్ళ వాకు ఆడపిల్ల పుడుతుందని జోస్యం చెపుతున్నారు వాళ్ళదంతా స్వార్థం మా పిల్లకి పెళ్ళిచేసే ప్రయత్నంలో వాళ్ళతో కాళ్ల బేరానికి రావాలని వాళ్ల ఉద్దేశం. మా అమ్మ గూడా వాళ్ల జట్టే ఎటు తిరిగీ అన్నయ్య, నాన్నగారూ, నేనూ, మా ఆవిడ, అందర్నీమించి మా వదిన— మా అందరికోరికా నాకు కొడుకు కావాలనే

నిద్రకి కళ్లు మూతలు పడుతూన్నవేళ మా వాళ్లంతా గుర్తు కొచ్చేరు ఆ రాత్రి కలల్తోనే గడిపేను.

ఆఫీసు కెళ్లడం, అద్దె గదికి రావడం మినహా వేరే వ్యాపకమంటూ లేదు చాలా యాంత్రికంగా ఉన్నదిక్కడ నా వ్యవహారం. సాయంత్రం ఈ వూళ్లో మొట్టమొదటిసారిగా సినిమాకెళ్లేను మా వూళ్లో చూడటం పడని ఇంగ్లీషు సినిమా 'నార్త్ బై నార్త్ వెస్ట్' ఇంటర్వెల్లో ఇక్కడ ఆఫీసులో పనిజేసే మోహన్‌రావ్ కలిశాడు మోహనరావింట కొత్త మనిషి ఒకతనున్నాడు. పరిచయం

# బంధితులు

చేశాడు శర్మట మొన్న నీమధ్య ఒక కథ పత్రికలో రాశాట్ట నేను చదవలేదుగానీ ఆ కథ చాలా బాగుందని మోహనరావ్ మెచ్చుకున్నాడు. శర్మ మా యిద్దరికీ టీలు తెచ్చేడు.

సినిమా పూర్తయింతర్వాత మోహనరావొక్కడూ నాతోపాటు సెంటర్‌వరకూ ఒచ్చేడు దార్లో అతనన్నాడు

"ఈ శర్మ మీ యింటి వోనరు గురించే ఆ కథ రాసేడు దానిమీద కొన్ని గొడవలూ ఒచ్చేయి"

"మా యింటి వోనరుకి ఒక కథ గూడా ఉన్నదా"

"ఆహా మొదటి పెళ్లాముండగానే రెండో పెళ్లాన్ని కట్టుకున్న ఘనుడు మీ రా పని చేయగలరా?"

"నే చేయకపోయినా చాలామంది చాటుగా చేస్తున్నట్టు తెలుసు"

"ఇందులో తిరకాసూ ఏడ్చిందిలెండి మొదటి పెళ్లానికి పిచ్చెత్తిందని ఒక గొప్ప పుకారు పుట్టించి రెండో పెళ్లాన్ని పట్టిగ్గా పెళ్లాడేడు మొదటి పెళ్లాం నిజంగా తనకి పిచ్చెత్తింది కాబోలనిచెప్పి నూతిలో దూకి చచ్చింది"

"నాకీ విషయాలు తెలీవుసుమా?"

"శ్రీధరరావు డబ్బుకోసం ఎంత పనైనా చేసేయగల పురుగు ఉత్త మాయమనిషి కొన్నాళ్లకి మీకూ తెలుస్తుందిలెండి"

మోహనరావ్ వెళ్లిపోయేడు శ్రీధరరావుగురించి ఆలోచనలుమాత్రం నన్ను విడిచిపెట్టలేదు కానీ వూరొచ్చింది ఆఫీసు పనిమీద ఆ పనేదో చక్కబెట్టుకు వెళ్లవలసిన వాడిని అనవసరంగా శ్రీధరరావు గురించి నాకిన్ని ఆలోచన లెందుకు? అని చాలా తడవలనుకున్నానుగానీ, ఆచరణలో ఓడిపోయేను సత్యం అన్నట్టు నేను 'ఫూల్' నేమో!

సత్యం దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది క్షేమ సమాచారం వగైరా మినహాయింపి ఆ ఉత్తరంలో నాక్కావలసిన విషయాలు యివి.

" ఇక్కడ నీ కో కథ చెప్తాను దాన్ని నీ గుండెల్లో దాచేసుకో నేను సత్యవతిని ప్రేమించానని చెబితే నమ్మవేమోగాని నేను ప్రేమించిన మాట విజం అయితే ఆ సత్యవతికి డబ్బు కావాలి హోదాగల ఒక మొగుడు కావాలి

సత్యవతిని చదివించింది సుందర శివరావు! అందుచేత నేను సత్యవతిని గెలుచుకోలేకపోయేను అందుచేత విధవయ్యింది సుందర శివరావుకి గుండెజబ్బుంది, నాలుగేళ్ళక్రితం సుందర శివరావుని ఆ జబ్బు మింగేసింది మొన్నీమధ్యనే సత్యవతి పుట్టింటికి కెళ్ళిపోయిందని తెలిసింది వెళ్లేప్పుడు అత్తవారింట చిన్న సైజు యుద్ధం చేసిందిట అయ్యా! ఇదీ కథ

సత్యవతికి పెళ్లయ్యేంతవరకూ నా ప్రేమని దాచుకున్నారా రావ్! ఆమె మొగుడు పోయింతర్వాత ఆమెనే మరిచిపోయాను నీ ఉత్తరం నాకు చాలా గుర్తు చేస్తోంది అందుచేత చదివి దాన్ని చించవతలపారేశాను ఇకముందు సత్యవతి విషయమై నువ్వు నాకు ఉత్తరాలు రాయక ఇది నాకిష్టం

సత్యం"

సాయంత్రం గదికి వెళ్లగానే పార్థుని చూసేను. కావాలని చెప్పి నా గదిలోకి పిలిచేను. రెండు చాక్లెట్లు వాడి చేతిలో పెట్టేను వాటిని దూరంగా వుంచి అన్నాడు

"తప్పు నేను తినగూడదు అమ్మ పిన్ని తిడుతుంది"

"ఎందుకనిట?"

"మీ రిచ్చిందేమీ తినగూడదు?"

"ఫర్లేదు తిను మీ అమ్మ పిన్నికి నేను చెబ్తాగాని తిను"

భయంగా తీసుకున్నాడు

"మీ అమ్మగారి పేరేమిటోయ్?"

"సత్యవతమ్మ"

"మరి మీ నాన్నగారి పేరు?"

"తెలుగా"

"పేరేమిటి?"

"సుందరంగారు చాలా మంచివారు మాలిన్నాన్న మంచివాడె అమ్మ పిన్నికి అమ్మంటే యిష్టంలేదు. నన్ను తిడుతుంది బాబ్జీకి అమ్మ నాన్న ఏదైనతెస్తే దాన్లోంచి నా కస్సలేం పెట్టదు"

"బాబ్జీ ఎవరు?"

"అమ్మ పిన్ని కొడుకు"

"చూడు పార్థూ! మీ అమ్మా, నువ్వూ ఎంచక్కా మీ చిన్నాన్న దగ్గిర కెళ్లి పోకూడదూ?"

"మా అమ్మరాదు"

"ఎందుకుట?"

"మా అమ్మ వాళ్లందర్తో పోట్లాడేసిందిగా. అందుకు"

పక్క వాటాలోంచి 'పార్థూ' అని కేక విని సిరిచిరి పార్థుడు మిగిలిన చాకలెట్ నోట్లో వేసుకుని చరచర నోటి మూత ముడుచుకుంటూ అన్నాడు

"అమ్మపిన్ని పిలుస్తోంది"

"వెళ్లిరా! అప్పుడప్పుడూ వొస్తుండు"

పార్థుడు వెళ్లిపోయేడు వాడు వెళ్లినవేపు చూస్తూ నించున్నాను నా గది గుమ్మం దగ్గిర. డాబామీద వాళ్లిద్దరూ నావేపూ, పార్థుడివేపూ చూస్తున్నారు ధైర్యంచేసి నే నింకా అక్కడే నించున్నాను డాబామీద నించున్నాయన నన్ను చేతో పిలిచేడు వెళ్లేందుకు ముందు సంకోచించేను

రండి మాష్టారు! మీ ముందే మెట్లున్నాయి. రండి"

చొక్కా వేసుకుని వెళ్లేను నేను మెట్లెక్కుతూండగా, ఆవిడ కిందికి దిగేసింది ఆయనొక్కడే డాబామీద ఉన్నాడు నన్ను సాదరంగా ఆహ్వానించేడు. తన ముందున్న పేము కుర్చి చూపించాడు. కూర్చున్నాను అంతవరకూ వాగుతోన్న ట్రాన్సిస్టర్ని ఆపచేసి నెమ్మదిగా పెట్టి అన్నాడు

"నా పేరు ముకుందరావు పోస్టల్ డిపార్టుమెంటులో పనిచేస్తున్నాను"

నన్ను నేను పరిచయం చేసుకున్నాను.

"మీకు వీళ్లందర్తో మునుపు పరిచయముందా?"

"వాళ్ళకి నాన్నగారు నాకొంచెం తెలుసు. మేమంతా కలిసి చదువుకున్నాం"

"అలా చెప్పండి సుందరరావు నాకు దూర

నా చాదస్తం నాలోనే దాచుకోవడం మంచిదని వూరుకున్నారు.

ఏది ఏమైనా పార్థుడితో యిక మాటాడ రాదని నిర్ణయిం చుకున్నాను.

ఖర్మకాపోతే, ఈ నిర్ణయం నే నెలా ఆచరించ గలను? మును పెప్పుడో పార్థుడికి నే నిచ్చిన చనువుని పురస్కరించుకొని వాడు నాకు తరచూ కనిపిస్తూనే వున్నాడు నా ఆలోచనలన్నీ వాడికి తెలిసో యేమో, నా బలహీనతని కనిపెట్టి నాకు పిచ్చెత్తించగల సత్తా వున్నట్టు భయపెట్టేస్తూ న్నాడు. వాడిని చూచిన ప్రతిసారి ఏవో దుశ్శంకలు కలుగుతూనే వున్నాయి

ఓనాడు, నే నాఫీసునుంచి గది కొస్తూన్నవేళ నా వెనగ్గా రిక్షా ఆగివుండటం గమనించేను వెనక్కి తిరిగి చూసేను పార్థుడు కొత్త బట్టల్లో కళకళలాడుతూ కనుపించేడు వాడిపక్కన మరో ఖరీదైన మనిషి కూర్చున్నాడు అతను దర్జాగా సిగరెట్టు కాలుస్తున్నాడు అతన్ని నేను వెంటనే గుర్తు పట్టలేదుగానీ, కొంచెం సేపటికి అనగలి గేను.

"లక్ష్మీపతిగదూ!"

అతను తలూపేడు.

"మా చిన్నాన్న. మా వూర్నుంచి వచ్చేడు" అన్నాడు పార్థుడు.

"ఇక్కడే వన్చేస్తూన్నారా?" అడిగేడు లక్ష్మీ పతి

"కొన్నాళ్ళుపెటుండాలి. తర్వాత మన వూరే!"

మావాడు మీకు బాగా తెలుసులావుందే"

"నా ఫ్రండు" అన్నా నవ్వుతూ

పార్థుడు రిక్షాలోంచి గెంతి ఇంట్లోకి పారిపో యేడు. తర్వాత రెండు రోజులూ పార్థుడు నాకు కనిపించలేదు. వాళ్ళ చిన్నాన్నతో వాడి షికార్లూ, సినిమాల సందడిలో నే నెందుకు గుర్తుంటాను?

* * *

తెల్లవారుతూండగా ఓ చిత్రమైన కలవచ్చింది. తెల్లగా బొద్దుగావున్న పాపాయి, అందమైన ఆ పెద్ద కళ్లల్లో వెల్తురు నింపుకుని తన రెండు చేతులూ చాచి నా మీదకి గెంతే సన్నివేశం మనోహ రంగా ఉండటంతో నిద్రలోంచి లేచి కూచున్నాను తర్వాత మళ్ళా నిద్ర పట్టనేలేదు లైటువేసి తల దిండుపై మోచేతులానించి గోడవేపు చూసేను. నగ్నంగా, అందంగా, బోసినవ్వులవల్ల సగానికి మూతపడిన చిలిపి కళ్లతో కేలెండరు పాపాయి కనిపించేడు. నేనూ పక పకా నవ్వేసి తలదిండుని మరింత దగ్గిరిగా లాక్కుని పాట పాడుకున్నాను మెల్లిగా—

'మా చిన్నికృష్ణుని మాటలు
మరువరాని తేనె తేటలు ...'

నా కళ్ళు నీటితో నిండిపోవడం గమనించేను పార్థుడి స్థితి గుర్తుకు రావడంతో అలాగే, పిచ్చిగా చూస్తూండి పోయేను

కలలు నిజమవుతాయన్నది నే నొక్కడ్నీ చెప్ప వలసిన మాటకాదు. ఆ ఉదయం ఆఫీసుకెళ్ళి కూర్చున్న తర్వాత వైరు నా చేతి కందింది లేచి నిలబడి గట్టిగా కేక పెట్టాలనిపించింది.

"అయ్యా! మాస్టారూ! నాకు కొడుకు పుట్టేడండీ!"

# బంధితులు

సీట్లో నా అవస్థని చూచి ఆ పెక్షను సూప ర్నెంటు గబగబా నా దగ్గిరి కొచ్చేడు. వైరు లాక్కుని చదివేడు. ఆనక నాచేతిని నొక్కుతూ 'కంగ్రాచ్యులేషన్స్' అన్నాడు.

శెలవుపెట్టి అటునుంచి అటే మావూరి బస్సెక్కాను. బస్సు మెమ్మదిగా నడుస్తూందని పించింది. అప్పుడు నేననుకున్నాను "సొంతంగా ప్రతి మనిషికీ ఒక విమానం వుండితీరా"లని సాయం త్రాని క్కాబోలు మా వూరి పొలిమేరలు కను పించేయి. పెద్ద బజార్లో బస్సు దిగి ఇన్నివళ్ళూ, పువ్వులూ, పీట్సూ వగైరా కొనుక్కుని ఇల్లు చేరుకున్నాను.

మా చెల్లి కొడుకు నన్ను చూస్తూనే గట్టిగా అరిచేడు—

"మలే! నీకు బావ పుత్తాలు"

ఈ అల్లరి వెధవకీ వావి వరసలు తెలీవు. నాకు బావ పుట్టడమేమిటి?

అన్నయ్య వదినతో మెల్లిగా మాట్లాడుతే నాకు వినపించదనుకున్నాడు కాబోలు— నావనలే పాము చెవులు.

"ఏడిని వున్నవళంగా రమ్మని నేనేం వైరివ్వ లేదోయ్! మగ పిల్లాడు, తల్లీ, బిడ్డా క్షేమమూ చటానిచ్చేను. వూరికే అన్నారా— పుత్రోత్సాహము తండ్రి కన్నెప్పు! ఏమంటావ్?"

"చాల్లే.. మీరూరుకోండి. ప్రతిదానికీ పురాణం చెప్తారు!"

స్నానంచేసి హాస్పిటల్కి వెళ్లేను. నిండుగా నవ్వుతూ కళ్లతో ఆహ్వానించింది శ్రీమతి ఆకళ్లు తృప్తితో మెరుస్తూన్నాయి. ఆమెలో ఏదో 'కొత్త దనం' కనుపిస్తోంది మంచం పక్కగావెళ్లి నించు న్నాను.

"బాబుని చూడొచ్చా?"

"రెండు రోజులుంటారుగా?"

"ఇప్పుడైతే ఏం?"

"ఏం ఫర్లేదు. మంచి నక్షత్రంలోనే పుట్టేడు"

"ఊ. ఎవరి పోలికట?"

"చెప్పుకోండి చూద్దాం."

"ఉహూ. "

"చాలావరకు నేనే!"

"వెరీగుడ్. అందగాడేనన్నమాట. థేంక్యూ సీతా, థేంక్యూ".

"గట్టిగా అరవకండి. ఎవరైనా వింటారు.



# నివియా

## ఆరోగ్యవంతమైన సుందరమగు చర్మానికి కారణం

చర్మము నునుపుగా, మృదువుగా, ఆరోగ్యవంతంగా వుంచే ముఖ్యమైన నూనెలను, అందలి సహజమైన నూనెలను మీ చర్మము ప్రతీ రోజూ కోల్పోవు చున్నది. ఈ నూనెలు లేకపోతే మీ చర్మము వాడిలిపోయి గరుకుగా తయారౌతుంది.

ప్రతి రోజూ నివియాతో మీ సౌందర్యమును కాపాడుకోండి.

నివియాలో మాత్రమే యుసరైట్ గలదు. ఇది మీ చర్మమందలి కోల్పోయిన ముఖ్యమైన నూనెలను మరల సమకూర్చే అసమానమైన పదార్థము. నివియా మాత్రమే మీ చర్మమును మృదువుగాను సుందరంగాను వుంచుతుంది.




**నివియా** S&N

సర్వవిధ-గుణకారియైన క్రీమ్ వాడి చూడండి, ఆ వ్యత్యాసం గమనించండి!

సోల్ డిస్ట్రిబ్యూటర్లు. జె. ఎల్. మారిసన్, సన్ అండ్ జోన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, పోస్టు బాక్స్ నం. 1746, బొంబాయి-1.

LPE Aiyars J 9 TL




అది సరేగానీ, బొత్తిగా అంత లావైపోయారేమిటండీ! ఆ వూరి నీళ్ళు పళ్ళేదేమిటి? లేక మీ పార్థుడి గురించి బెంగా?"

పార్థుడు! సీతతో మాటాడేందుకు నోరు పెగల్లేదు చాలాసేపు సీత ఒక్కర్తే మాటాడింది. మళ్ళా రేపొస్తానని చెప్పి అక్కడ్నుంచి కదిలొచ్చేశాను వెళ్ళిపోయేముందు సీత అన్నది,

"బాబుని చూడరూ?"

మనసంతా వికా వికలైపోయింది ఈ పార్థుడనబడే ఒకానొక అమాయకపు పిల్లవాడు గుర్తొచ్చిన క్షణం నే నెంతో భయపడిపోతున్నాను. భగవంతుడా! నేను చాలా మంచివాడిని మంచివాళ్ళకి నువ్వు కీడు చేయవని తెలుసు నన్ను బతకనివ్వు నా చిరంజీవికోసం నన్ను బతకనివ్వు

ఎంతో పరిచయమున్న మా వూరి రోడ్డుమీద పరాకుగా నడుస్తున్న నన్ను చూసిన మా వూరిజనం నాకు పిచ్చెత్తిందని అనుకున్నా ఆశ్చర్యపడక్కర్లేదు

బాగా రద్దీగా వున్నచోట నన్నెవరో పేరుపెట్టి పిలిచేరు ఆగిపోయి వెనక్కి తిరిగి చూసేను. రోడ్డు పక్కన లక్ష్మీపతి సిగరెట్టు కాలుస్తూ నించున్నాడు. అతనివేపు నడిచేను.

"ఎప్పుడొచ్చేరు?"

చెప్పేను.

"ఇక్కడెన్నాళ్ళుంటారేమిటి?"

"రే పెళ్ళిపోతున్నాను. ఈ నెలాఖర్లో ఒచ్చేస్తాను గూడా!"

"రండి! ఓసారి మా యింటికెళ్ళి ఒద్దాం"

అతనొస్తే వాళ్ళింటికి వెళ్ళాలనిపించింది అతన్ని అనుసరించేను పది గజాల దూరంలో వాళ్ళకారొకటి ఆగివుంది. తలుపుతీసి ఎక్కమన్నాడు కారెక్కాను. అతను స్టీరింగ్ దగ్గిర కూచుని కారుని స్టార్టు చేసి అన్నాడు,

"మా పార్థు డెలా వున్నాడు?"

"క్షేమం"

అతనింకేం మాటాడలేదు. కారు బాణంలా దూసుకుపోయింది. లక్ష్మీపతి వాళ్ళింటి దగ్గిరాగింది. (అందమైన ఒక భవన విశేషాన్ని ఇల్లని చెప్పడం పొరపాటే! లక్ష్మీపతి విసురుగా నడిచేడు. నేను బెరుగ్గా, మెల్లిగా అతన్ని అనుసరించేను. హాల్లో కూచున్న నలుగురూ మమ్మల్నిచూచి లేచి నించున్నారు. గుమ్మందగ్గిరే ఆగిపోయి గోడలవేపు చూస్తుండిపోయేను. లోపలి లక్ష్మీపతి మాటలు వినిపించేయి.

"నేను చెప్పేను—రావ్‌గారని— వారొచ్చేరు."

క్షణమాగి నన్ను పేరుతో పిలిచేడు లోపలికి వెళ్ళేను. పేరు పేరునా ఆ నలుగుర్నీ నాకు పరిచయం చేశాడు. లక్ష్మీపతి తల్లీ తండ్రులూ, అతని భార్య, అతని చెల్లెలూను నమస్కారంచేసి నించున్నానేతప్ప వాళ్ళ మొహాల్లోకి చూచేంత చొరవ లేకపోయింది లక్ష్మీపతి భార్య కాఫీలు పట్టుకొచ్చేంతవరకూ హాల్లో మిగిలిపోయిన మా మధ్య కేవలం పార్థుడి గురించే సంభాషణ జరిగింది! వాడి ఆరోగ్యం, వాడి చదువు, వాడి అల్లరీను. నే నక్కడ చూచిన నిజాన్ని ఈ మనుషుల దగ్గిర తప్పనిసరిగా దాచవలసిన పరిస్థితి ఎంత

దారుణమైనదో నాకొక్కడికే తెలుసుననుకున్నాను గానీ, లక్ష్మీపతి వాన్నగారు నన్ను పసిగట్టిన వైనం విని అల్లాడిపోయేను ఈ యింటకి నే వెండుకొచ్చేనా అని బాధపడిపోయేను ఆయన అన్నదీ కొద్ది మాటలే—

"నీ మంచితనాన్ని నేనూ మెచ్చుకుంటాను కానీ రావ్! మా పార్థుడి దినచర్య నాకు తెలుసు. శివుడు లేడు. రోజస్తమానం పుస్తకాలు దిగులుతో నేను బతికి ఉన్నాను. పార్థుడి భవిష్యత్తు ఏమని రాసి పెట్టివుందోగాని శివుడు పోవడం సామాన్యమైన విషయం కాదు నాయనా!"

లక్ష్మీపతి భార్య ఆవేళకి కాఫీ పట్టుకురాకపోతే ఆయన మాటల్లో చచ్చి వూరుకుండును.

ఆ ఇంటినుంచి బయటపడ్డాను లక్ష్మీపతి నన్ను వెంబడించేడు. నన్ను కారువేపు తీసుకెడుతూ అన్నాడు

"రండి! కాసేపు మా తోటలో కూచుని వెళ్ళి పోదాం"

కార్లో కూచున్న తర్వాత చూసేను మా వెనక సీట్లో లక్ష్మీపతి చెల్లెలు సరోజ వున్నది. ఇబ్బందిలో యిరుక్కుంటున్నానేమోననిపించింది

రెండు మైళ్ళ దూరంలో వాళ్ళతోట వున్నది అతోట దగ్గిర కారాపేడు లక్ష్మీపతి తోటలోకి అడుగు పెడుతున్నప్పుడు, పూర్వం సుందర శివరావు మా కేర్పాటు చేసిన పార్టీ గుర్తుకొచ్చింది ఒకవ్వుగా పడిపేస.

మా కెదురుగా ఒక చిన్న, అందమైన డాబా ఒకటున్నది. దానిమీద బంగారు రంగులో 'సత్య వివాస్' అని రాసున్నది ఆ డాబాని చూస్తూ ఆగి పోయేను లక్ష్మీపతి ఆగలేదు

"పడికోసం అన్నయ్య దీన్ని కట్టించేడు" అన్నది సరోజ

తలూంచుకున్నాను. ఆ సమయానికి సత్యవతిని ప్రేమించిన మా సత్యం గుర్తుకొచ్చేడు

"నాకు బాగా గుర్తు! ఆ సాయంత్రం వదిన పాట పాడింది ఆమె చాలా చక్కగా పాడతుంది మేమంతా కూడా అప్పుడు అక్కడే ఉన్నాం. పాట మధ్యలో అన్నయ్య బాధగా వెనక్కి ఒరిగేడు. వదిన పాట ఆపేసింది మేమందరం ఆత్రంగా అన్నయ్య దగ్గిర చేరేము మా అందరివేపూ అన్నయ్య భయంగా చూసేడు అన్నయ్యలా చూడటం అదే మొదటసారి అంతే రావ్‌గారూ! మరింక అన్నయ్య లేడు" సరోజ కనుకొలకుల్లో నీళ్ళు నిలిచేయి

"మీరు ఏడుస్తున్నారు" హెచ్చరించేను ఓదార్చే నేర్పు లేక.

సరోజ పవిట చెంగుతో కళ్ళొత్తుకుని 'రండి వెడదాం' అన్నది

మేమిద్దరం డాబా దగ్గిరకెళ్ళేసరికి హాల్లో నేను కుర్చీలో కూర్చున్న లక్ష్మీపతి మా రాకని గమనించలేదు కాబోలు— అతని చూపు నాపాడి చెట్లమీదుగా అక్కడెక్కడో ఒరిగిపోయి ఆకాశపు టంచుమీద వున్నది. అక్కడున్న కుర్చీల్లో మేమిద్దరం కూర్చున్నాం క్షణం గడిచిన తర్వాత లక్ష్మీపతి అన్నాడు

"చెట్టంటాటి అన్నయ్య, పోయాడన్న దిగులుతోపాటు శ్రీధరరావుగారి లోక్యం మా పార్థుణ్ణి మాకు దూరం చేసింది రావ్‌గారూ! మీరో సాయం చేయగలరా?"

నే వతనివేపు చూసేను.

"మా కళ్ళముందు మా పార్థుడు తిరుగుతూంటే వాడిలో మా అన్నయ్యని చూచుకుంటూ కొంత బాధనైనా మరిచిపోగలం మాకు వాడు కావాలి ఆ యింటినుంచి మా వదినా, పార్థుడూ ఇద్దరిక్కడికొచ్చేయాలి. అందుకేదైనా మార్గముంటే చెబ్తారా?"

నేనేం చెప్పగలను? నిజమే— పార్థుడిక్కడికొచ్చేస్తే కేవలం బంగారం భోంచేయువచ్చు పార్థుడి అక్కడి దుస్థితికి పరాయివాడిని నేనూ బాధపడి పోతున్నాను.

కానీ, నేను లక్ష్మీపతికి ఏ మార్గమూ బోధించ లేదు బాగా చీకటిపడుతూన్నవేళ మేం ముగ్గురం ఆ తోటనుంచి బయటపడ్డాం

* * *

సెలవు పూర్తి కాకుండానే నే నా వూరు వెళ్ళేందుకు నిశ్చయించుకున్నాను ఈ నిడ్పూరానికి మా వాళ్ళంతా ఆశ్చర్యపోయేరు వదిన మాత్రం నన్ను అడిగింది కూడాను

"ఏమిటయ్యా! ఏమిటీవింత నువ్వు మెచ్చుకుంటూన్న నీ సొంత వూరొదిలి వెళ్ళిపోవడమే పైగా, పనసపండులాటి మీ చిరంజీవిలో రెండు రోజులు గడపకుండానే వెళ్ళిపోతావా? ఏమిటి చోద్యం. బడాయి పోవద్దు మీ ఆవిడేమైనా అంటే నే చెబ్తాను. సరేనా?"

నే నెవరిమాటా విన్లేదు నా మనసు పిల్లెవరికీ తెలీదు నా కెందుకో భయంగా వున్నది ఈ జీవితం, ఈ సంసారం, పిల్లలూ, బాంధవ్యాలూ ఇవన్నీ తలుచుకొని ఘడియలేదు సుందర శివరావు, సత్యవతీ, పార్థుడూ— వీళ్ళల్లో ఎవరు గుర్తుకొచ్చినా బ్రతుకుపట్ల వైరాగ్యం కలిగే ప్రమాదం జరగొచ్చని భయంగానూవుంది పిచ్చెత్తుతూన్నట్టుంది మొండిగా, మావాళ్ళ ముచ్చటని కూడా గమనించకుండా మా వూరొదిలి వెళ్ళిపోయేను.

ఆఫీసు బృందానికి, నేను సెలవు రద్దు చేసుకోడంలోని తిరకాసు అర్థమైందికాదు.

బాగా పొద్దు పోయేటంతవరకూ, ఉదయం తొమ్మిది గంటలకు లేచి ఆఫీసుకెళ్ళే కార్యక్రమం వారం రోజులిగ్గాని అలవాటు కాలేదు. కావాలని చెప్పి పార్థుడి విషయం మరిచిపోవడానికి ప్రయత్నించడం ప్రారంభించేను.

నే నొచ్చిన ఆఫీసు పని చివర్లో పడింది. రెండు రోజుల్లో ఈ వూరు ఒదిలి వెళ్ళవలసివుంటుంది. అనగా— దౌర్భాగ్యుడైన పార్థుడిని ఒదిలి, నా గూట్లో నేను చేరుకుంటూనన్న మాట నావూళ్ళో నా స్నేహితులతో, సరదాతో కలిసి పోతానన్న మాట

ఆరోజు పెందరాళే యింటికొచ్చేను. నా గది గుమ్మంముందు పార్థుడు కూర్చున్నాడు. వాడిని చూస్తూ గతుక్కుమన్నాను. నేను తలుపు తాళం తీస్తూండగా అడిగేడు

"మీ రస్సలు కనిపించడమే లేదు."

"అవునోయ్ ఆఫీసుపని అలా తగులడింది మరి!"

"మా అమ్మకి జ్వరమొచ్చి నయమయింది."

"అలాగా"

"అప్పుడు నేను మా వూరెళ్ళి పోదామంటే అమ్మ ఏడ్చింది"

పార్థుణ్ణి అర్థం చేసుకున్నాను. చొక్కా విప్పుతూ అన్నాను,


"నేనీమధ్య మన వూరెళ్ళి మీ తాతయ్య వాళ్ళింటికి వెళ్ళి ఒచ్చేను తెలుసా? మీ చిన్నాన్న, మీ బామ్మా అందరూ నిన్నడిగేమని చెప్పమన్నారు."

"మరి మరి మా సరోజత్తయ్యా!"

"ఆహా ఆ అమ్మాయి కూడా అడిగింది."

" మరి మా శాంత పిన్ని"

"ఆవిడ కూడాను"



‘‘రంగయ్య?’
‘‘అత నెవరు?’’
‘‘మీకు తెలీదా? మా తోటమాలి!’’
‘‘అవునవును అతనూ అడిగేనని చెప్పమన్నాడు’’
‘‘బలే. అయితే మీరు అందర్నీ చూసేరన్న మాట.’’

వీడికేం చెప్పాలో తోచిందికాదు. కాళ్లు కడుక్కునేందుకు దొడ్లోకి వెళ్లేను. బాల్చీతో నీళ్లు తోడి కాళ్లు కడుక్కుంటూండగా నా వెనకే నించున్న పార్థుడు అడిగేడు.

‘‘మళ్లా ఎప్పుడు వెడతారు’.’
‘‘ఎల్లుండి ఉదయం ఆరు గంటలకి. మరింక ఇటు రాను.’’
‘‘ఎప్పుడూ?’’
‘‘వూహూ ’’

తల దువ్వుకుంటూ అద్దంలో పార్థుడినిచూసేను. చొక్కా చివర్తో కళ్లొత్తుకుంటున్నాడు వాడు. జాలి కలిగింది కించిత్తు కోపమూ కలిగింది. అప్పటి కప్పుడే నే వో కథ అల్లి చెప్పేను. (ఈ తప్పు నాదే. అయినాసరే, వాడి కర్థమయ్యేలా, కథని తయారు చేసి చాలా వోపిగ్గా చెప్పేను.)

‘‘విను పార్థూ! నీలాగే నేనూ చిన్నప్పుడు మా అమ్మమ్మగారింట్లో ఉండేవాడిని. వాళ్లంత్తా రాక్షసులు. రోజస్త్తమానం నన్నూ, మా అమ్మనీ తిట్టేస్తూండేవారు. నాకేమో పెద్ద బాధగా వుండేది. మా బామ్మగారి వూరెళ్లిపోతే మా చిన్నాన్న, మా అత్తయ్యా వాళ్లంతో మంచి వాళ్లు కనక నన్ను నెత్తిమీద పెట్టుకు తిరుగుతారు. నాకు వాళ్లు బోల్డు కొని పెడతారు ’’

‘‘నిజం. మా పరోజత్తయ్యచాలా మంచిదండి.’’

# బంధితులు

‘‘నన్ను చెప్పనివ్వు మరి. అయ్యిందా—అప్పుడు మా అమ్మ నడిగేను, మనం మన బామ్మ వాళ్లూరు వెళ్లిపోదామని. అమ్మరానంది. అప్పుడు నేనేమి చేశానో తెలుసా ఒక రోజున మా బామ్మ వాళ్లూరి మనిషి కనిపిస్తే అతనో్తపాటు మా బామ్మ వాళ్లూరుకి పారిపోయేను.’’

‘‘పారిపోయేరా? మీ కప్పుడు భయం వేయలేదూ?’’

‘‘వూహూ—మన కెందుకూ భయం? మా బామ్మ వాళ్లూరి మనిషి చాలా పెద్ద వాడుగా. అంచేత అతనో్త కలిసి వెళ్లిపోయేను.’’

‘‘బలే. ... బలే. బాగుంది. తర్వాత?’’

‘‘తర్వాత ఏమైందంటే? నేను పారిపోయిన విషయం మా అమ్మకి తెలిసి, నేను లేకపోతే తనకి తోచదు గనక ఆవిడ గూడా మర్నాడు పొద్దునే మా బామ్మగారి వూరొచ్చేసింది అప్పట్నుంచి మా అమ్మ తోపాటే మా బామ్మగారి దగ్గిరేవుండిపోయింది ఎంచక్కా!’’

కథ పూర్తిచేసి వాడివేపు చూసేను. వాడు కథంతా విని నవ్వు మొహంతో అక్కడ్నుంచి లేచి వెళ్ళిపోయేడు.

ఆ రెండు రోజులూ ఆఫీసులో అప్పగింతల్తోనే సరిపోయింది. వప్పగించవలిసిన కాగితాలనూ, వెంట బెట్టుకెళ్లవల్సిన రిపోర్టులూ అన్నీ ముగించుకుని బయట పడేసరికి రాత్రి పదయింది. రాత్రంతా పెట్టె, బేడా సర్దుకోవడంలో మునిగిపోయేను.

తెల్లవారుజామున లేచి స్నానం ముగించి ప్రయాణం తాలూకు హడావిడిలోవున్న వేళకి నా గదిలోకి పార్థుడొచ్చేడు. వాడి చేతిలో చిన్న సంచి ఒకటున్నది. ఒచ్చి అన్నాడు,

‘‘పదండి తొరగా. మీతోపాటు నేనూ పారిపోన్నానుగదా మా అమ్మ రేపుదయం వస్తుంది. తొందరగా పోదాం పదండి ’’

ఉలిక్కిపడ్డాను. ఏమిటి వీడి చొరవ?

‘‘రాత్రి మా అమ్మతో పోట్లాడేను. నేను పారిపోతానని చెప్పేశ్నేండి. రండి పోదాం!’’

‘‘భగవంతుడా! నువ్వు సృష్టించిన ‘జైళ్లు’ చాలా చిత్రమైన ఈ పసిదొంగ ఏ జైలునుంచి పారిపోతున్నాడు చేయూత నిస్తూన్న నన్ను క్షమించు ’’

ఆ క్షణంలో మరింకేం తోచలేదు గబ గిబా పార్థుడితో బైట కొచ్చి భగిపోయేను.

నాముందు కామాక్షమ్మగారూ, సత్యవతి నించున్నాడు. పార్థుడు నా వెనక పిల్లిలా నక్కుతున్నాడు.

కామాక్షమ్మగారు చాలా అన్నారు ఆడవాళ్లలో క్రూరత్వం ఎంత అసహ్యంగా వుంటుందో నాకప్పుడు తెలిసింది పార్థుడి రెక పుచ్చుకుని బరబరాలాక్కుంటూ తీసుకెళ్లారు

సత్యవతి నావేపు క్షణం చూచింది ఏం మాటాడిందికాదు తన రెండు చేతులూ జోడించింది. ఈ అభ్యర్థన ఎందు నిమిత్తమో తెలీదు!

డాబామీద ముకుందరావు దంపతులూ కనుపించేరు? ఇదిగాక నా గది చుట్టూతా కొందరు మనుషులూ నించున్నారు.

నా కళ్లు తిరుగుతున్నాయి కాళ్లు గజ గిజా ఒణుకుతున్నాయి. కాళ్లమీద నించోడం అతికష్టంగా వున్నది. వోపిక తెచ్చుకుని రెండడుగులు ముందుకు వేశాను

సత్యవతి వలవలా ఏడుస్తున్నట్టు పసిగట్టేను ●

